# మానవత్వమును పెంచుకొనండి

యతోఇమాని భూతాని జాయంతే. సమస్త సృష్టి, సమస్త పోషణ సమస్త లయము ఒకే స్థానము. జగత్తు సృష్టి స్థితి లయములకు ఒకే దివ్యత్వము ఆధారము. సాలెపురుగు తననుండియే దారము నావిర్భవింపచేసుకొని ఆ దారము చేతనే తాను ఒక గృహమును నిర్మించుకొని తిరిగి ఆ దారమునే తనయందు లీనము గావించుకున్నట్లు మానవుడు తన సంకల్పములను తననుండి ఆవిర్భవింపచేసుకొని తన సంకల్పములను క్రియారూపములో నుంచి తాను జీవించి తదుపరి ఆ యొక్క సంకల్పములను తనయందే లీనము గావించుకొనుచున్నాడు. తనయొక్క సృష్టికి తనయొక్క జీవితమునకు తనయొక్క అంకితమునకు కేవలము సంకల్పములే మూలకారణములు.

ఇక్కడ M.B.A. అని ఒక courseను ప్రారంభించాము. M.B.A. అనే పదమునకు అర్థము కేవలము Master of Business Administration అని. Master of Business Administration అంటే మీరు ఈ పదమునందే దీనియొక్క అంతర్భావము, అంతరార్థము లీనమై ఉంటున్నదని చక్కగా గుర్తించాలి. మొదటి పదము Master దేనికి Business Administration. ఈ Business Administrations అంటే ఏమిటి? ప్రపంచములో ప్రతి మానవుడు జన్మించినది మొదలు అంత్యమొందువరకు తాను చేయునది అంతయూ బిజినెస్సే. అనగా ఏమిటి వ్యాపారము అని తెలుగులో. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారమునకే వ్యాపారము అంటున్నారు. దీనివల్ల మనకు కొన్ని సుఖములు, ఆదాయములు కొన్ని విధములైన అనుకూలములు సంభవించాలని. కేవలము కొన్ని పదార్థములయొక్క వ్యాపారమే కాదు. నిత్యజీవితములో క్షణక్షణమునకు మనము ఒక వ్యాపారముగానే జీవిస్తున్నాము.

Administration అంటే ఏమిటి? అనగా దీనిని ఒక బాధ్యతాయుతమైన భద్రత

sri sathyasai vachanamrutam

అని అర్థము. Rights and Responsibility. ఈతత్వము లోపల మనము Master కావాలి. మనము ఈనాడు Master అని పెట్టుకొని Servent గానో slave గానో మనము ఈవిద్యను అభ్యసిస్తున్నాము. ప్రతిమానవుడు కూడను Master కావాలి. Master అంటే ఏమిటి? ఈ Master కావాలంటే ఏమి అర్హతలు ఉండాలి? Master అనగా Manager అని. యజమాని అని. ఒక నాథుడు అని. మేనేజరు కావాలి. Manager అనే పదమునకు Spelling ఉంటుండాది MANAGER. ఏడు అక్షరములు సప్తస్వరములు. ఇవే సప్తశబ్దములు. సప్తసముద్రములు. సప్త ఋషులు. ఈ ఏడింటిని మనము చక్కగా అర్థము గావించుకుంటే మనము కేవలము ఒక factoryకి మాత్రమే మేనేజరు కాకుండా universal manager గా కావచ్చు.

మొదటిది M. దీనియొక్క అర్థము ఏమిటనగా Mind of man. Man అంటే ఏమిటి? Man అంటే మైండ్. మైండ్ అంటే ఏమిటి? Mind అంటే Man. Mind of man అని ఎందుకు చెప్పాలి. అయితే ఇక్కడ Man కు animal కు mind ఉండవచ్చును. Evil Mind ఉండవచ్చును. Devil mind ఉండవచ్చును. కనుక మేనేజరుకు ఉండవలసినది ఏమంటె Man. Mind ఉండాలి. మనిషికి సంబంధించిన మనస్సు ఉండాలి. మనస్సనగా సంకల్పములయొక్క చేరికయే. సంకల్పముల ఫలితమే చర్యలు. ఈ చర్యల పరిణామమే మన నిత్యజీవితములో అనుభవించే సుఖ దుఃఖములు, మన నిత్యజీవితములో అనుభవించే సుఖదుఃఖములకు మూలకారణము మన చర్యలే. ఈ చర్యలకు కారణము సంకల్పములే. కనుక సంకల్పములు మంచిగా ఉండినప్పుడే చర్యలు మంచిగా ఉంటాయి. చర్యలు మంచిగా ఉండినప్పుడే సుఖము మనకు లభ్యమవుతుంది. కనుక మానవుడు ఏచర్యలను, ఏ సంకల్పములను develop చేసుకోవాలనే విచారణను మొట్టమొదట విచారణ చేసుకోవాలి. నేను మానవుడను నేను animal కాదు. కనుక నాకు మానవునికి ఉండవలసిన సంకల్పముల యొక్క చేరిక యెట్టిది అని మొట్టమొదట నిర్ణయము చేసుకోవాలి. కనుక మానవునికి ఉండవలసినది మానవతా గుణమే. సత్యము ప్రేమ, సహనము, త్యాగము, సానుభూతి ఇలాంటి గుణములే కాకుండా మానవునియొక్క చర్యలు ఎట్లా ఉండాలంటే thoughts, words, action మూడింటియొక్క ఏకత్వము ఉంటుండాలి. ఇట్టి గుణములు, ఇట్టివి ఉండినప్పుడే

sri sathyasai vachanamrutam

మానవుడని తెలుపుకోటానికి అర్హత ఉంటుంది. Manager లోపల మొట్టమొదటి అక్షరములు అదే mind of man మనం develop చేసుకోవాలి.

ఇంక రెండవది A. Awareness of Atma. అని దీనికి అర్థము. Awareness ఆత్మ. ఆత్మ awareness అయితే దీనిని awareness of atma అని ఎందుకు చెప్పాలి. ఈ awareness లోపల అనేకస్థాయిలు ఉంటున్నాయి. That is snake అన్నప్పుడు అదిపూర్తి awareness గా అది snake అని చెప్పినట్టవుతుంది. Snake or rope అనుకుంటే doubt ఉన్నట్లవుతుంది. Rope or snake అనుకున్నప్పుడు ఇది పూర్తి awareness కాదు. పరిపూర్ణమైన ఎరుక **awareness**. దీనిని పరిపూర్ణముగా మీరు చూసినప్పుడు ఇది ఒక hand kerchief అంటారు మీరు. అని అంతా దాని ఇది ఏమిటంటే (మూసిఉంచి) మీరు ఏమి చెప్పగలరు. ఇది ఒక piece of cloth అంటారు. కనుక ఇది awareness కాదు. కొంచెం తెలుసుకున్నట్లు అంతోఇంతో తెలుసుకుంటే అది awareness అనే పదమునకు సరైన అర్థము కాదు. అన్నింటియందు పరిపూర్ణముగా అర్థము చేసుకుని గుర్తించటమే awareness అనే పదమునకు సరైన అర్థము. కనుక awareness of Atma అంటే ఆత్మతత్త్వము పరిపూర్ణముగా గుర్తించుకోవాలి.

**పంచభూతములను ప్రసన్నం చేసుకోండి**

ఆత్మ అంటే ఏమిటి? ఇప్పుడు ఆకాశమునుండి వాయువు. ఈ గాలినుండి అగ్ని, అగ్ని నుండి జలము. జలమునుండి భూమి అయితే ఈ ఆకాశమునకు ఏదో ఒక ఆధారము ఉంటుండాది. అదే ఆత్మ. ఆత్మను ఆధారము చేసుకొని ఈ పంచభూతములు ఒక ప్రపంచరీతిగా రూపొందుతూ వచ్చాయి. కనుక ఈ ప్రపంచమంతయు పంచభూతాత్మక స్వరూపమే. పంచభూతములు లేని ప్రదేశము లేదు. కనుక ఆత్మలేని స్థానము లేదు. అయితే ఒక్కొక్క దానికి జననమునకు కారణం ఏమిటి? ఇక్కడ ఆకాశము. ఆకాశము అంటే ఏమిటి? ఆకాశమంటే మనము పైకి చూస్తాము ఆకాశము యొక్క గుణమును మనము విచారము చెయ్యాలి. ఆకాశము యొక్క గుణము శబ్దము. ఎక్కడ ఉంది ఆకాశము (చిటికవేసి) ఇదుగో ఇక్కడకూడా ఆకాశము ఉంది. ఇది శబ్దము. ఈ శబ్దము ఎట్లా వచ్చింది. కేవలము కదలికచేత శబ్దము వచ్చింది. ఇట్లా

srisathyasaivahini.com

పెట్టుకుంటే ఏమైనా శబ్దము వచ్చింది. ఇలా కదిలించినప్పుడే శబ్దము వచ్చింది. కదలికచేత శబ్దము ఏర్పడింది. ఎక్కడ కదలికనో అక్కడ కంపము. ఆ కదలికచేత వచ్చే శబ్దములో గాలి ఉద్భవిస్తుంది. ఇప్పుడు చూడండి. ఆ ఫ్యాన్‌లోపల మూడు బ్లేడులు చక్కగా తిరుగుతున్నాయి. ఆ తిరగటమనే కదలిక చేత గాలి వస్తున్నది. కదలిక లేకపోతే గాలిలేదు. కదలిక ఏర్పడినప్పుడు గాలి ప్రారంభమైంది. ఈ గాలిలేక అగ్ని అభివృద్ధికి రాదు. అగ్ని ఒక చోట పెట్టినప్పుడు అది ఆరిపోతుంది. దానికి గాలిసోకినప్పుడు అది మరింత ప్రజ్వరిల్లుతుంది. అగ్ని అభివృద్ధికి గాలిసహాయము. కనుక అగ్నినుండి జలము ప్రారంభమవుతుంది. ఒక చిన్న ఉదాహరణము. $103^0$, $104^0$ టెంపరేచర్ వచ్చింది. అది తిరిగి నార్మల్‌కి వస్తుంటే మన శరీరములో కొంతనీరు ఆవిర్భవిస్తుంది. అది మనకు అనుభవము. Social workకి వెడుతున్నాము. Social workకి పోయినప్పుడు ఎండ బాగా కాస్తుంది. మనము కష్టపడి పనిచేస్తున్నాము. వేడి పనికదలిక ఈ రెండింటి ద్వారా మనలోనుండి sweat పుడుతూ ఉంటుంది. ఈ sweat పుట్టటానికి కారణము యేమిటి? వేడికారణము. అగ్నినుండి జలము వచ్చింది. ఈ జలము ఘనీభూతమైనప్పుడు భూమిగా మారిపోతున్నది. కనుక భూమికి మూలకారణము జలము. జలమునకు మూలకారణము అగ్ని. ఈ అగ్నికి కారణము వాయువు. వాయువుకు కారణము ఆకాశము. ఆకాశమునకు కారణము ఆత్మ. పంచభూతములను వారములని పిలుస్తారు.

నార అనగా ఆత్మ అని అర్థము. ప్రతి ఒక్కని యందు ఆత్మఉన్నది కాబట్టి వానిని నరుడు అని పిలుస్తూ వచ్చారు. నరః నాశనము కానిది. రః నాశనము న నాశనము కానిది. నాశనము కానటువంటివాడు నరుడు. ధరించిన దేహము క్షీణించిపోతున్నదిగాని తాను క్షీణించటం లేదు. ఇదికేవలము ఒక ఉపాధి. ఈ టంబ్లరులో నీరు ఉంటున్నాది. దీనిని బయట పెట్టినప్పుడు దీనిలో ఆకాశము కనుపిస్తున్నాది. కానీ ఈ నీరు మీరు త్రాగినప్పుడు ఆ reflection దీనిలో లేదు. Sky లేదా sky ఉంది. కనుపించే జలము లేకపోవటం చేత sky మనకు గోచరించటం లేదు. అదేరీతిగా దేహము ఉండినంతవరకు ఆత్మ ఉంది. దేహము పోయిన తరువాతకూడను ఆత్మ ఉంది. కానీ కనుపించటం లేదు. కనుక ధరించిన దేహము క్షీణిస్తుందిగాని దీనిని వరించిన ఆత్మ మాత్రము క్షీణించదు. కనుకనే నరః అని అతనికి పేరు. కనుక సర్వత్ర ఉన్నది ఆత్మ అని గుర్తించటమే awareness of atma అని.

sri sathyasai vahamrutam

ఇంక మూడవది N. N అనే దానికి nature of nation అని. దీనిని nature of nation అని ఎందుకనాలి. ఇక్కడ చక్కగా మీరు యోచించాలి. భారతదేశము ఒక Nation. అమెరికా ఒక nation. రష్యా ఒక nation, ఇంగ్లండ్ ఒక nation. ఆ nature కు సంబంధించిన nature అంతా ఉంటుంది. అమెరికన్ nature. రష్యన్ nature అన్నట్లుగా Indian nature కావాలి. Nature యింకే దేశముది ఉండకూడదు. బిజినెస్ దీంట్లో పోయేవారికి మొట్టమొదట Indian nature కావాలి. కనుక nature అనేది ration కు సన్నిహిత సంబంధ బాంధవ్యమైనప్పటికిని ఈ nationకు మన nature సమన్వయము కావాలి. మనము భారతదేశమందు పుట్టాము. కనుక మనదేశమునకు తగిన nature మనం develop చేసుకోవాలి. ఈ nationకు ఏది nature. మన భారతీయులంతా సత్యవాక్పరిపాలకులు. ధర్మాచరణ పరులు. నీతినిజాయితీలతో జీవించేవారు. కనుక మన భారతదేశమునకు తగిన nature మనము develop చేసుకోవాలి. ఈ యొక్క nature ఎక్కడనుండి మనము తీసుకుని రావాలి. మొదటిది M. రెండవది A. మూడవది N. ఈ మూడు చేరితే MAN అయింది. మొదటిది Mind of Man, awareness of Atma, Nature of Nation ఇది భూమితత్త్వం. మనస్సు, ఆత్మ, దేహము ఈ మూడింటి యేకత్వమే Man మనిషి యొక్క తత్త్వము.

**మానవత్వాన్ని పంచుకోండి**

ఇంక నాల్గవది A. Aspect of environment, environment అంటే ఏమిటి? వాతావరణము. ఈ వాతావరణము అనేక రకములుగా ఉంటుంది. కేవలం మనిషియొక్క వాతావరణమే కాదు. ఈ మనిషియొక్క వాతావరణములో పొలిటికల్ వాతావరణం ఉండవచ్చును. Spritual వాతావరణము ఉండవచ్చును. గాలి వాతావరణము ఉండవచ్చు. అయితే మనకు కావలసిన వాతావరణం ఏమిటి? ఇది ఆ బిజినెస్‌కు ఆపరిస్థితికి తగిన వాతావరణం కావాలి. ఒక చిన్న ఉదాహరణము. ఇప్పుడు బట్టల మిల్లులన్నీ కోయంబత్తూరులో పెట్టారు. కాటన్ మిల్లు అంతా ఉంటున్నాయి. ఈ కాటన్ మిల్లుకు ఎట్టి వాతావరణం కావాలి. Dry వాతావరణం ఉంటే ఇదంతా పాడైపోతుంది. కనుక దీనికి wet వాతావరణము ఉండాలి.

sri sathyasai vahanamrutam

కోయంబత్తూరు dry వాతావరణము ఉండటంచేత యీ కోయంబత్తూరు మిల్సులో అంతా ఎయిర్ కూలర్స్ పెట్టుకుంటూ వచ్చారు. Aspect of environment అంటే మనిషికి తగిన వాతావరణము, మానవత్వాన్ని పోషించే వాతావరణము ఉండాలి. దీనినే సత్సంగము అన్నారు. మానవత్వాన్ని పోషించే వాతావరణము లేకపోతే మానవుడు పశువుగా మారిపోతాడు లేక దానవుడుగా మారిపోవచ్చు. కనుక మానవత్వాన్ని పెంచే వాతావరణము మనం డెవలప్ చేసుకోవాలి. ఇది కొంతవరకు ఈ స్థితిలో విద్యార్థులకు అత్యవసరము.

G అనగా ఏమిటి? ఇక్కడ యీ G అనే తత్త్వములో గొప్పవిచారము ఉంది. ఇక్కడో Guide అని చెప్పవచ్చును. Guide lines of goodness. మంచికి guide చేసేది. Guidelines of goodness అనేది యేవిధంగా guide చేస్తుంది. Good అంటే ఏమిటి? మంచితనము. ఈ మంచి తనమునకు ఏవిధమైన guide lines మనం తీసుకోవాలి? మన హృదయస్థాయినుండి వచ్చే పవిత్ర భావములనే మనం guidelines గా తీసుకోవాలి. అదే conscience అంటారు. మన conscience ను మనం చక్కగా follow అనాలి. నీ conscience నీకు చక్కని food అందిస్తుంది. ఆ conscience అదే **God**. అదే ఒక ఆత్మ కనుకనే అట్టి దానినే స్వభావము అని పిలుస్తూ వచ్చారు. స్వ-భావము. స్వ అనగా ఆత్మ. ఆత్మ భావమే స్వభావము. కనుక మన హృదయ స్థాయినుండి వచ్చే దానిని Is it good or bad, It is right or wrong అని discriminate చేసి దానిని మనం అనుసరిస్తే అదే సరియైన goodnessగా రూపొందుతుంది. కనుక Guidelines of goodness అనే దానిలో మన conscience ను మనం follow చేయాలి.

ఇంక ఆరవ అక్షరం E. Enquiry of ethos. Ethos అంటే ఏమిటి? ఇతిహాసము నుండి వచ్చినదానికి ethos అనిపేరు పెట్టారు. ఇతిహాసమనగా ఏమిటి? ఆ ధర్మపురుషుల చరిత్రము. ఆదర్శమంటే ఏమిటి? ఈ ఆదర్శమనగా నీతి నిజాయితీలు తప్పకుండా, దీనిని అతిక్రమించకుండా స్వార్థరహితమైన జీవితం నడిపిన వ్యక్తులే ఆదర్శ పురుషులు. Selfless workers. ఎక్కడ స్వార్థము ఉంటుందో అక్కడ నీతి నిజాయితీలు పని చేయవు. దీనిని



srisathyasaivachanamrutam

అతిక్రమించటమో, తగ్గించటమో జరుగుతుంది. అనగా స్వార్థరహితమైన వారిని మనము ఆదర్శమూర్తులుగా తీసుకున్నప్పుడు మన జీవితంకూడాను ఆదర్శవంతముగా రూపొందుతుంది. ఛత్రపతి శివాజి, ఇతనికెట్టి లోటు లేదు. ఆర్థికంగా ఉండికూడను సమర్థ రామదాసును ఎందుకు అతను అనుసరిస్తూ వచ్చాడు. స్వార్థ రహితమై నీతి శీలములు అతిక్రమించకుండా జీవించిన వ్యక్తియొక్క జీవితమును కొంతవరకు అనుసరించటంచేత వీరియందుకూడా ఆ ప్రతిబింబము ఆవిర్భవిస్తుంది. అది లోకక్షేమంగా రూపొందుతుంది.

విశ్వామిత్రుడు కావలసినన్ని అస్త్రశస్త్ర విద్యలన్ని సంపూర్ణముగా గ్రహించినవాడు. అతని దగ్గర సమస్త అస్త్రములు ఉన్నాయి కాని శ్రీరాముని ఆశ్రయించటములో ఉన్న అంతరార్థము ఏమిటి? తానొక యజ్ఞం చేస్తుంటే ఆ యజ్ఞమును సంరక్షించుకోలేక పోయాడా? కాదు. కాదు. తన శక్తిని తన యజ్ఞం కొరకు ఉపయోగిస్తే అది స్వార్థంగా రూపొందుతుంది. యజ్ఞంలోక కళ్యాణము కోసం. ఈ లోకకళ్యాణం గావించేవాడు ఒక్క దివ్యపురుషుడు తప్ప అన్యులకు సాధ్యం కాదని గుర్తించి శ్రీరాముని ఆశ్రయిస్తూ వచ్చారు. అంతేకాదు. తమయొక్క శక్తిని ఆ దివ్యత్వమునకు ఉపయోగించినప్పుడే అది సార్థకమవుతాయనే సత్యాన్ని గుర్తించి ఆ అస్త్రములన్నీ అతనికందించే నిమిత్తమై అతనిని ఆశ్రయించాడు.

**ఆదర్శమూర్తుల గూర్చి తెలుసుకోండి**

పాండవులు, పాండవులకేమి తక్కువ. ఈ పంచపాండవులలో ఉన్న శక్తి సామర్థ్యములు మరియే వ్యక్తులందు లేవు. మొదటి సోదరుడైన ధర్మజునియందు ధర్మమే తన ఆకారం ధరించింది. రెండవవాడు భీముడు. అతనికి భుజబలము బుద్ధిబలము, గద బలము, గజబలము ఉంటున్నాయి. ఇంక మూడవవాడు అర్జునుడు. అర్జునునికి లేని శక్తి లేదు. అర్జునునికి అర్జున ఫల్గుణ, పార్థివ, కిరీటి, శ్వేతవాహన, భీభత్స, సవ్యసాచి, ధనంజయ ఇన్ని బిరుదులు సాధించి శివధనుస్సును పట్టే అర్హత కూడా సాధించాడు. ఇన్ని శక్తులుండి వారు శ్రీకృష్ణుని ఆశ్రయించటములో ఉన్న అంతరార్థం ఏమిటి? కృష్ణునిలో స్వార్థం లేదు. చరిత్రలలో, డ్రామాలలో, సినిమాలు చూసిన పిల్లలకు కృష్ణునికి స్వార్థము ఉన్నట్లు కనిపిస్తుంది. కృష్ణునిలో ఏమాత్రం స్వార్థము లేదు. రాజులనంతా జయించటము ఆ రాజ్యమును మరొకరికి పట్టం

srisathyasaivahini

కట్టటం తానుకట్టించుకోలేదు. కనుకనే స్వార్థ రహితులై నీతి నిజాయితీలు పురస్కరించుకొని జీవించిన వ్యక్తులే ఆదర్శమూర్తులని పురాణములలో చెప్తుతూ వచ్చారు. ఈ చరిత్రలన్నీ పవిత్రమైనవి. ఇలాంటి వారి చరిత్రలు మనము చక్కగా అర్థము చేసుకున్నప్పుడే మన జీవితాన్ని సరియైన మార్గములో ప్రవేశపెట్టటానికి వీలవుతుంది.

కనుక MBA క్లాసులో ethos అని పెట్టటానికి ఇది ఒక ఆధారము. రాజకీయ నాయకులను, మరొకరిని నాయకులుగా తీసుకుంటే ఇది నిజమైన నాయకత్వము కాదు. వీరంతా స్వార్థపరమైన లీడర్సు. నీతినిజాయితీ రహితమైన లీడర్సు. ఎట్టి వ్యక్తులకైనా అంతోఇంతో దోషం ఉండవచ్చును. ethos అనగా ఇతిహాసం నుండి వచ్చిన వారే నిజమైన లీడర్సు.

ఇంక ఏడవది R. Role of Rules. ఈ rules ఎలా ఉన్నాయి. ఈ రూల్సును మనం అతిక్రమించకుండా దీనిని మార్చకుండా మనయొక్క హృదయ సంబంధమైన conscienceకు ఎట్టి అభ్యంతరము కాకుండా, మనకు లాస్ రాకుండా Market Value ఏ విధమైన మార్పులు కలుగకుండా ఇక్కడ యేమౌతుందంటే environmentలో కొన్ని మార్పులు వస్తుంటాయి. Marketలో అనేక మార్పులు కలుగుతూ ఉంటాయి. దీనికేమిటి కారణం? మెటీరియల్‌లో క్వాలిటీ మారినప్పుడే మార్కెట్‌లో వేల్యూ మారిపోతుంది. ఒక చిన్న ఉదాహరణ. ఇక్కడ environmentలో కూడా చిన్నచిన్న examplesతో అర్థమవుతుంటాయి. Soap facory ఉంది. ఇందులో manufacturingలో soap మొదట అంతా liquid. ఈ liquidను కొన్నికొన్ని హెల్ప్సుపై ప్రవేశపెడతారు. మన పల్లెలలో బెల్లపు అచ్చులని పెడతారు. ఈ విధంగా లిక్విడ్ అంతావేసి ఆరిన తరువాత తీసేస్తే బెల్లపు అచ్చుల మాదిరి వస్తుంది. ఆ విధముగా ఆ సోప్‌కు తగిన మోల్డు అంతాపెట్టి దానిలో ఈ లిక్విడ్ పోస్తారు. ఇలా పోసిన తరువాత వీనికెంతవరకు గాలికావాలో అంతవరకే ఉపయోగపెట్టాలి. ఒక్కొక్క సమయంలో ఈ కాంబినేషన్ ఏఏ పదార్థములు ఏవిధంగా మిక్స్ చేయాలి అనే దానిలో క్వాలిటీలో మార్పు కలిగితే పైనంతా మొట్టమొదట హార్డ్ అయిపోతుంది. లోపల లిక్విడ్ ఉంటుంది. ఇలాంటివి పాక్‌చేసి మార్కెట్‌కి పోయిన తరువాత ఈ వాతావరణము

srisathyasaivachanamrutam

పురస్కరించుకొని లోపల ఇవన్నీ జామ్ అయిపోతాయి. ఈ సోప్‌వాల్యూ మార్కెట్‌లో తగ్గిపోతుంది. కనుక ఇక్కడ రూల్స్ చక్కగా పాటించాలి. క్వాలిటీ సరైన రీతిలో మనం పెట్టినప్పుడు ఎలాంటి వాతావరణంలోనికి పోయినప్పటికిని దానిస్థితిలో మార్పురాదు. కనుక దీనికి రూల్సు మనం పాటించాలి. మార్కెట్‌లో ఎలాంటి రూల్సు ఫ్యాక్టరీలో ఎలాంటి రూల్సు ఉన్నాయి, మన వర్కర్స్ ఎలా ఉంటున్నారు, మన రామెటీరియల్ ఏ స్థితిలో ఉంది. ఇదంతా కొంతవరకు environment ఇదంతా మనం విచారణ చేయాలి.

ఈనాడు మన భారతదేశమునకు సంబంధించిన వ్యాపారాల మేనేజ్‌మెంటు జరగటం లేదు. కనుకనే nature of nation అనే దానిని మనం ఈనాడు చక్కగా గుర్తించాలి. Americaను పట్టుకొని ఆ రూల్స్ మనం అనుసరిస్తున్నాం. Nature అది nation యిది. Indian nation American nature. కనుక nationకు natureకు తగిన సమన్వయం కుదరాలి. America ను follow చేసే business, రష్యాను follow చేసే business, బ్రిటన్ follow చేసే business ఇవన్నీ మూతబడిపోతున్నాయి. కనుక మన nation కు తగిన nature ను మనం develop చేసుకోవాలి. చిన్న ఉదాహరణము చూడండి. మీకు తెలుసు పాట్నా దగ్గర ఒక స్టీల్ ఫ్యాక్టరీ స్టార్ట్ చేశారు. బీహార్‌లో స్టీల్ ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటే అన్నీ చూడాలి. ఈ స్టీల్ ఫ్యాక్టరీకి ఇంపార్టెంట్ బొగ్గు కావాలి. సామాన్యమైన బొగ్గు కాదిది. రాక్షసి బొగ్గు అంటారు. ఇది చిక్కటం చాలా ప్రధానము. అది కొంతకాలం మాత్రమే చిక్కింది. తరువాత చిక్కలేదు. కనుకనే అక్కడ ఆఫ్యాక్టరీని మూసివేశారు. ఈ రామెటీరియల్ ఎక్కడ ఏ పరిస్థితిలో లభిస్తాయి అనేది మన నేషన్‌కు తగినట్లుగా మనం నేచర్ విచారించాలి. మైసూర్‌లో కూడను ఖుద్రేముఖ్ ఉంది. ఇక్కడ కూడా స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభించారు. అక్కడ కూడా ఈ విధంగా రా మెటీరియల్ షార్టేజ్ అయిపోయింది. దానిని కాంట్రాక్టు చేసేవారు రష్యన్సు. రష్యన్ వచ్చి ఇండియాలో డవలప్ చేయటానికి పూనుకున్నాడు. రష్యన్ nature. Indian nation. Nation, nature ఏమీ పొత్తు కుదరలేదు. కనుక ఈ business 3,4 సంవత్సరములలో ముగిసిపోతూ వచ్చింది. కారణమేమనగా ఈ సప్త అక్షరముల సారము యోచించకుండా చేయటంచేత ఈ విధంగా మధ్యలో ఆటంకాలు జరుగుతూ వచ్చాయి.

srisathyasaivachanamrutam

**అంతరార్థములు గ్రహించండి**

కనుక ఈ Seven principles మనం పాటిస్తూ రావాలి. ఈ ఏడుసూత్రములను పరిపూర్ణంగా అర్థం చేసుకున్నవాడు ఒక ఫ్యాక్టరీ మేనేజరే కాదు. యూనివర్సల్ మేనేజర్ అయిపోతాడు. ఇది ప్రాక్టికల్‌గా రావాలి. ఈనాడు మీరు చదివేదీ, బోధించేది కేవలం టెక్నికల్ లైన్‌లో పోతూ ఉంటుంది. ప్రాక్టికల్‌గా రావటానికి లేదు. ప్రాక్టికల్‌లో తెచ్చుకున్నవాని బిజినెస్సే అన్నివిధాలా తిరిగి రాణిస్తుంది. కనుక దీనికంతటికి మూలాధారం ఏమిటంటే మొదట విచారము, రెండవది ఆచారము. మూడవది అనుభూతి. ఈ మూడింటియొక్క ఏకత్వము విద్యార్థులలో అభివృద్ధి కావాలి. దీనిని భగవద్గీతయందు జ్ఞాతుం, ద్రష్టుం, ప్రవేష్టుం అన్నారు. జ్ఞాతుం అనగా విచారణ చేయాలి. విచారణ చేసిన దానిని కళ్లతో చూడాలి. ద్రష్టుం చూడాలి. ప్రవేష్టం దానిని నీలో చేర్చుకోవాలి. మన హాస్టల్‌లో ఏమి చేశారనుకుంటే ఈనాడు ఊతప్పం చేశారని విన్నాము. ఇది విన్నావు. ఎన్ని వేసుకున్నావు. 3,4 వేసుకున్నాను అనుకుంటావు. అది తట్టలో పెట్టుకొని చూసి ఆనందించావు. కానీ ఆకలి తీరలేదు. ఈ ఊతప్పం లోపల ప్రవేశించినప్పుడే నీకు ఆనందం కలుగుతుంది. అప్పుడే నీకు తగిన పుష్టి కలుగుతుంది. అదేవిధముగా దివ్యత్వమనేది గ్రంథములలో వినటము చదవటము మాత్రమే కాదు. అది ప్రాక్టికల్ లోకి తెచ్చుకోవాలి. ఈ ప్రాక్టికల్ లోకి తెచ్చుకున్న దానిని action లో పెట్టాలి. దానితో నీవు ఏకం కావాలి. అప్పుడే దీని యొక్క ఫలితం మీకు లభిస్తుంది.

అయితే ఈనాడు మానవుడు పంచకోశములయొక్క స్వరూపంగా ఉన్నాడు. దీనిలో మొట్టమొదటిది అన్నమయ కోశము. అదే మనయొక్క దేహము. ఈ అన్నమయ కోశముపైన చాల మనకు ఇంట్రస్ట్. దీనికి చేసే అలంకారాలు, పరిశుద్ధములు ఇంక దేనికీ చేయము. ఇది అవసరమే. దానినుండి ప్రాణమయం వరకు పోతున్నారు. ఈ ప్రాణమే లేకపోతే ఈ దేహము మనకెందుకు? ప్రాణము ఉంటేనే దేహమని రెండింటియందు ప్రీతిని అభివృద్ధి పరచుకుంటున్నాడు. ఈ ప్రాణాన్ని నిలబెట్టు కొనేందుకు ప్రాపర్టీస్ అమ్మివేస్తున్నాడు. ఏ కొంతమందో మాత్రం అన్నమయమువరకు పోయి, అన్నమయంనుండి ప్రాణమయంవరకు వచ్చి ప్రాణమయం నుండి మనోమయంలోకి ప్రవేశిస్తున్నారు. మనోమయ మంటే ఏమిటి? మనసును మనం ఏవిధంగా ప్రవేశపెట్టుకోవాలి. అంతవరకే ఈ మానవుని యొక్క ప్రయాణం.

sri sathyasai vachanamrutam

విజ్ఞానమయము వరకు, ఆనందమయము వరకు ఎవరు ప్రయత్నించటం లేదు. కనుకనే శాశ్వతానందము మనకు లభించటం లేదు. ఈ విజ్ఞానమయం వరకు పోవాలి. విజ్ఞానమయమంటే సైన్స్ కాదు. ఆత్మవికాసమే. విజ్ఞానమయం. ఆత్మజ్ఞానమే విజ్ఞానము. ఆత్మగౌరవమే విజ్ఞానము. ఆత్మానందమే విజ్ఞానము. ఆత్మగౌరవము, ఆత్మజ్ఞానము ఆత్మానందము ఈ మూడింటి యొక్క ఏకత్వమే నిజమైన విజ్ఞానము. ఇలాంటి విషయాన్ని ఎవరు విచారించటం లేదు.

కనుక మనము MBA లో ప్రవేశించాలంటే ఒక్కొక్క పదమునకు అర్థము ఆ పదము నందే ఉంటున్నది. దీనిని ఒక పదార్థము అన్నారు. దీని పేరు మైక్ అన్నారు. మైక్ అనేపేరుకు ఏమి అర్థము? ఈ రూపమే దానికి అర్థము. పదమునకు రూపమే అర్థము. టంబ్లరు అనే పదమునకు ఈ రూపమే దాని కర్థము. కర్చీఫ్ అనే పదమునకు ఈ రూపమే అర్థము. పదమునకు అర్థమే పదార్థము అన్నారు. పదార్థమనగా మెటీరియల్. దాని అర్థం ఆపదంలోనే ఉంది. మైండ్ అనే దానికి, మేన్ అదే దానికి ఆ పదములోనే అర్థము ఉంది. మనుజ మను అనగా సర్వధర్మములకు నాయకుడైనవాడు, మానవ పితామహుడైనవాడు మను. ఆ మనుధర్మమే ఈ భారతదేశములో అభివృద్ధిగాంచుతూ వచ్చింది. సమస్త కార్యములు కూడను ఆ ధర్మముననుసరించియే జరుగుతున్నాయి. అతని సంతతి వారు కనుకనే మను, జ అనగా పుట్టటము. కనుక మనుజులుగా మారిపోయారు. కనుక ప్రతీ పదమునందు అది ఎక్కడ నుండి వచ్చింది, ఏ అర్థముతో కూడి ఉంది, ఏ విధమైన రూపాన్ని ధరించి ఉంది అనీ దానిని పదములే మనకు బోధిస్తూ వస్తున్నాయి.

కనుక manager అనే ఈ ఏడు అక్షరములకు ఒక్కొక్క అక్షరములకు ఉన్న విలువను మనము ప్రాక్టికల్‌లో సరియైన పురుష ప్రయత్నముతో మనం సాధించినప్పుడు ఇంతకంటె ఇంక పుస్తకాలు మనం చదవనక్కరలేదు. కనుక మొట్టమొదట నేను మానవుడను, మానవునకు తగిన మనస్సు నాకుండాలి. అనే విషయాన్ని గుర్తించాలి. M అంటే mind of man, A-Awareness of Atma N-nature of ration అన్నీ of, of, ఈ విధముగా దానియొక్క ఫలితములే ఇవన్నీ అనే విషయాన్ని మనం చక్కగా గుర్తించుకుంటే అంతా easy



srisathyasaivachanamrutam

అయిపోతుంది. అందువల్లనే MBA మొట్టమొదట మనము master కావాలి. ఈయేడింటిని చక్కగా సరిచేస్తే అప్పుడే మనం master అవుతాము. ఈ ఏడు అక్షరముల అంతరార్థమును మనం గుర్తించుకోకుండా పోతే మనం slave అవుతాము. బానిసలవుతాము. కనుక మీరు ఈ అక్షరాలలోని అంతరార్థమును చక్కగా గుర్తించుకోండి. తదుపరి ఒక్కొక్క దానిని ఒక్కో విధముగా చక్కగా explain చేసి inspire చేస్తారు. మీకే విధమైన doubts ఉంటే తరువాత అడగండి. Doubts నేను చక్కగా క్లియర్ చేస్తాను. ఈనాడు మీకు ఊరికే ఒక out lineగా చెప్పాను. Manager అంటే ఏమిటనేది సూక్ష్మంగా మీకు చెప్పావచ్చాను. Manager అనేవాడు ఈవిధంగా ఈ letterలో ఎంతవరకు తాను ప్రవేశించాలి అనేది తరువాత చెప్తాను. Manager అనేది కేవలము ఉద్యోగం నిమిత్తమని గాని ధనార్జన నిమిత్తమని కాదు. మొట్టమొదట మనయొక్క తత్త్వాన్ని మనం అభివృద్ధి గావించుకోవాలి. నిజంగా చదువు చదువు అంటే కేవలం ధనార్జన నిమిత్తమై ఆచరించేదికాదు చదువు. గుణార్జన మనలో ఉండే గుణములు పోషించుకోవాలి. గుణము లేక ఎంత చదువుఉండి కూడను యేమి ప్రయోజనం లేదు.

**చదువులన్నియు చదివి చాలా వివేకియై**
**మదిని తన్నెరుగడు మంద మతుడు**

తానెవరో తనకు తెలియదు. మరియేం చదువులు చదివాడో పరుగెత్తి పరుగెత్తి పరుగెత్తి వచ్చాడు ఒక వ్యక్తి స్టేషన్‌కు పాపం. సార్! టిక్కెట్టు ఇవ్వండి అన్నాడు. ఎక్కడికి అన్నాడు స్టేషన్ మాస్టరు. మా ఊరికి మా ఊరికి అన్నాడు. ఊరిపేరు మరచిపోయాడు పాపం. మరికొంత సేపు యోచించి ఈ ట్రైన్ పోయే ఊరికి అన్నాడు. ఈ ట్రైన్ ఎన్ని స్టేషన్లకో పోతుంది. ఈనాడు మన education కూడా అలానే ఉంది. MA pass చేస్తున్నాము. M.Com pass చేస్తున్నాము. MBA pass పాస్ చేస్తున్నాము. Phd చేస్తున్నాముగాని తన తత్త్వమేమిటో తనకు తెలియదు. కనుక మొట్టమొదట మూలాధారమైన తత్త్వాన్ని గుర్తించాలి. అప్పుడు బాహ్యమైన, లౌకికమైన విచారములు మనలనే మాత్రం బాధించవు.

**నీతిని మరువకండి**

లౌకికంగా, భౌతికంగా మానవజాతి ఎంతయో ఉన్నత స్థితిని పొందింది. కాని నైతికంగా

sri sathyasai vachanamrutam

మాత్రం దినదినమునకు దిగజారిపోతున్నది. ఒక చిన్న ఉదాహరణము. పూర్వము పొలాలలో పంటలకి పిట్టలు చేరితే వాటిని చంపటానికి కొన్ని విధములైన యంత్రములు స్థాపించేవారు ఇలాంటివి రెండు తాళ్లు పెట్టుకొని మధ్యలో ఒకరాయి పెట్టుకొని బాగాలాగితే రాయిపోయి పక్షిని కొట్టేది. మనయొక్క ఆధునికులు ఎంతో దూషిస్తూ వచ్చారు. పక్షిని రాయి తీసుకొని వడ్డీలతో వాడు కొడుతున్నాడని అనేటువంటి వారు. క్రమక్రమేణా ఈ ఆధునిక విద్యలు పెరుగుతూ వచ్చాయి. అంబులు ప్రారంభించారు. దీని తర్వాత తుపాకులొచ్చాయి. ఈ తుపాకులు పోయి ఇంకా చిన్నవి పిస్టలు వచ్చేసింది. ఇంకాకొంతకాలమైనాక బాంబులు బయలుదేరాయి. ఆటంబాంబులు హైడ్రోజను బాంబులు ఇలాంటివి బయలుదేరాయి. కట్టకడపటికి న్యూక్లియర్ బాంబ్ వచ్చేసింది. ఒక రాయిని తీసుకొని పక్షిని కొడితే ఇంత దూషించే ఈ ఆధునికులు నిరపరాధులైన వారిని ఒక బాంబువేసి లక్షల కోట్లమందిని చంపుతున్నారు. ఇది ఫ్యాషనైపోయింది. వాళ్ళు కేవలం మొరటు వాళ్లని అనుకున్నారు. వారిలో ఉండిన విశాల భావంలో వెయ్యో వంతైనా ఈనాటి ఆధునికులలో లేదు. ఏదో ఒక రాయి విసిరి ఒక పక్షిని కొట్టటం మొరటుతనమో లేక ఒక బాంబువేసి నిరపరాధులందరిని చంపటం మొరటుతనమా? ఇది రాక్షసత్వము అదే ఈనాడు ఫ్యాషను అయిపోయింది. అదేవిధంగా మోసాలు చేసి అన్యాయాలు చేసి, అక్రమాలు చేసి, అనాచారంలో ప్రవేశించి లక్షలు లక్షలు బిజినెస్‌లో సంపాదించటం ఇది ఒక నేక్ అంటారు. ఇదీ ఈనాడు ఫ్యాషన్. వీళ్లందరు ఈనాడు లీడర్సుగా అవుతున్నారు. చూడండి వీరంతా టాటాస్ బిర్లాస్ అని కిర్లాస్కర్స్ అని వీరంతా లీడర్సు మాదిరి అయిపోయినారు. కానీ ఈ లీడర్ రియల్ లీడర్స్ కాదు. ఈ విధంగా నేను చెప్పినట్లుగా అన్యాయ అక్రమ, అనాచారములతో, అసత్యాలతో వచ్చినవారు. రియల్ లీడర్స్ కావాలంటే ఈ మానేజర్‌లో ఏడింటిని బాగా అండర్‌స్టాండ్ చేసుకోవాలి. ఈ ఏడు అక్షరములయొక్క అంతరార్థమును అర్థం చేసుకుంటే రియల్ లీడర్. వీరందరు లీడర్స్ కాదు ప్లీడర్స్. అవకాశవాదులు. ఆయా సమయాన్ని బట్టి వాదిస్తూ ఉంటారు.

మన విద్యార్థులు చక్కని లీడర్స్‌గా తయారు కావాలి. తాము అనుభవించి, తాము ఆచరించి, తాము విచారించి తమలో తాము పంచుకొని లోకానికంతా అభివృద్ధి గావించాలి. మన విద్యార్థులు ప్యాసై ఎక్కడెక్కడో అప్లై చేస్తుంటారు. ఎన్ని అప్లై చేసినా రిప్లై ఏమాత్రము



sri sathyasai vahini

ఉండదు. అప్లై అప్లై ఒకదేశం బాగుపడాలి వ్యాపారం అభివృద్ధి కావాలనే లక్ష్యములో మన విద్యార్థులు ప్రవేశించాలి. అన్నింటికంటె ముఖ్యముగా మనము లక్ష్యములో పెట్టుకోవలసింది యేమిటంటే nature of nation. మనదేశమునకు సంబంధించిన natureని మనం develop చేసుకోవాలి. అప్పుడే దేశం సరైన రీతిలో అభివృద్ధి అవుతుంది. వేరేదేశములతో ఇమిటేషన్ కాని, కాంపిటీషన్ గాని పెట్టుకోకూడదు. ఈనాడు మనవ్యాపారులంతా ఇమిటేషన్, కాంపిటీషన్. ఇది ఎప్పటికి మంచిదికాదు. ఇమిటేషన్‌లో మెటీరియల్ వేల్యూ తగ్గిపోతుంది. అనగా దాని క్వాలిటీ ఈ రెండింటిని మనము అనుసరించ కూడదు. విదేశీయులంతా డబ్బును సంపాదించుకునేందుకు ఎన్నో యుక్తులు, కుయుక్తులు ప్రవేశపెడుతుంటారు.

ఈ పెద్దపెద్ద కార్లు ఉంటున్నాయి. ఒక్కగంటలో యెన్నో వేలు తయారైపోతున్నాయి. ప్రొడక్షన్ అయ్యాక కారుకావాలంటే వారు లిమిట్ పెడుతున్నారు. ఈ కారుకు 2 సం॥మాత్రమే లైఫ్ అని అంటున్నారు. ఇది స్వార్థపరమైనట్రిక్కు. ఎందుకనగా తమకార్లు తిరిగి ఖర్చుకావాలంటే వీనికంతా 2 సం॥ మాత్రమే అని తగ్గించి మెటీరియల్ అంతా పెట్టిఉంటారు. రెండు సంవత్సరములయ్యేటప్పటికి ఆ కారు పాత అయిపోతుంది. అప్పుడు ఇంకో కొత్తకారు కొనుక్కుంటారు వాళ్ళు. దానికి అనేకరకములైన హద్దులు పెట్టి ఉంటారు. కొన్ని ప్రాంతాలలో కొన్ని సమయాలలో మాత్రమే హారన్ ఉపయోగించుకోవాలి. కొన్ని స్థానములలో మాత్రమే బ్రేకులు వత్తాలి. కారణమేమనగా రోడ్డుమీద గాడిదలుగాని, పందులుగాని, కుక్కలుగాని అడ్డము రావు. స్పీడ్‌గా పోతూ ఉంటాయి రోడ్ల మీద పోయేకార్లు ఒక రోడ్డు వచ్చేకార్లు ఒక రోడ్డు. హారన్ ఇవ్వటానికి యేమాత్రం ఛాన్స్ లేదక్కడ. బ్రేకులు కూడా వేయనక్కరలేదు. ఆకార్లు మన ఇండియాకు తెచ్చుకుంటే అడుగడుగుకీ బ్రేక్ వత్తాలి. అడుగడుకు హారన్ ఇవ్వాలి. హారన్ ఇచ్చినా బజారులో నడిచేవాడు బంపర్‌కి కొట్టుకుంటాడు. మన ఇండియా వాతావరణము లోపల బయట దేశములకార్లకు ఏదైనా సంబంధము ఉందా చెప్పండి. కనుకనే మనదేశ వాతావరణమును బట్టి మనం పరిశ్రమలు ప్రారంభించాలి. బిజినెస్ అంటే కేవలం ఇచ్చిపుచ్చుకునే వ్యాపారం కాదు.

**జీవితం కూడా ఒక వ్యాపారము**

sri sathyasai vahanmrutam

Life ఒక business. ఏదైనా ఒకదానిని త్యాగము చేయకుండా రెండవ దానిని మనం పొందటానికి ఉండదు. త్యాగం చేసినప్పుడే సద్గుణములు మనలో ఆవిర్భవిస్తాయి. దురాచారములు దూరం చేసినప్పుడే సదాచారాలు మనలో డెవలప్ అయిపోతాయి. ఒకదానిని త్యాగము చేయకుండా ఇంకొక దానిలో ప్రవేశించటానికి అవకాశం లేదు. ఒక షాపుకి వెళ్ళాము. నీవు 5 రూపాయలు వాని చేతికిస్తే వాడు నీ ముఖముపై ఒక హ్యాండ్ కర్చీఫ్ కొట్టేస్తాడు. దానికీ మనకి ఏమీ సంబంధం లేదు ఇంక. వానికివ్వవలసింది మనం చెల్లించాము. వాడు మనకి ఇవ్వవలసింది ఇచ్చేశాడు. ఇంక cut off. ఇంకేమీ సంబంధం లేదు. ఇది బాహ్యమైన వ్యాపారం. కానీ నేను చెప్పిన ఈ వ్యాపారం అలాకాదు. Heart to heart. Love to love. కనుక ఏకత్వంలోనే అనేకత్వం ఉంది. అనేకత్వంలోనే ఏకత్వం ఉంది. ఈ నిజతత్వాన్ని గుర్తించినప్పుడే మనము నిజమైన వ్యాపారులమవుతాము. వారివారి సంబంధమును పురస్కరించుకొని వారు ఆ వ్యక్తిని ఆ విధంగా ఉపయోగపెట్టుకుంటారు.

ఇంటిలో ఒక యజమాని ఉంటాడు. కొడుకు వచ్చి నాన్నా అని పిలుస్తాడు. భార్యవచ్చి husband అంటుంది. తల్లివచ్చి అబ్బాయి అని పిలుస్తుంది. Grand son వచ్చి తాతా అని పిలుస్తాడు. వీరి relationship వేరువేరుగా ఉంది గాని వ్యక్తి ఒక్కడుగానే ఉన్నాడు. కనుక వ్యాపార రంగములో ఒక్కొక్క వస్తువుతో ఒక్కొక్క సంబంధము కలిగి ఉంటున్నామేగాని మన ఆత్మతత్త్వం ఒక్కటే. కనుక మొట్టమొదట మనలో ఉండవలసినది mankind. అది మనలో ఉంటే ఏదైనా సాధించవచ్చు. మానవతా విలువను మనం పెంచుకోవాలి. ఆ qualityనే నిజమైన quality. మనలో animal quality రాకూడదు. Animal mind రారాదు. కనుకనే మొట్టమొదట man of mind నేను అన్నాను. అది ఉండినప్పుడే వ్యాపారంలో చక్కగా అభివృద్ధిలోనికి రాగలదు. దేశముకూడా అభివృద్ధి గావించగలదు. బిజినెస్ ప్రారంభములో కొంత లాస్ వస్తుంది. కాని క్రమక్రమేణా దీని విలువ పెరుగుతుంది. ఈ విలువ పెరిగినప్పుడు మన విలువ కూడా అభివృద్ధి అవుతుంది.

కనుక మానవతావిలువలు పెంచుకునే మార్గంలో ఈ విద్యను మనం ప్రవేశపెట్టాలి. మీరు చదివే చదువుకు, చేసే ఉద్యోగాలకు, నేను చెప్పే విషయాలకు ఏమీ సంబంధము

srisathyasaivachanamrutam

ఉండదు. అయితే ఒక్కటి మీకు ఆ ఉద్యోగములో ఇది పనికి రాకపోయినప్పటికి మీ హృదయంలో ఇది ఉంటే కొంత ఏనాడైనా ఆచరణలో పెట్టటానికి అవకాశము ఉంటుంది. ఈనాడు MBA pass అయిన పిల్లలంతా ఎక్కడెక్కడికో పోయి యేమేమో పనులన్నీ చేస్తుంటారు పాపం. ఉద్యోగం చిక్కటం లేదు. కాని చదివిన చదువుకు చేసే పనులకు ఎట్టి సంబంధము లేదు. డిగ్రీ మాత్రం చేతిలో ఉంటుంది. MBA అని ఒక qualification. ఇక్కడ మీరు యెంతో శ్రద్ధగా చదువుతారు. కాని ఎక్కడైనా ఒక ఫ్యాక్టరీకి పోతే పనివానితో మాట్లాడాలంటే మనకి అగౌరవం ఉండదు. చిన్న మిషన్ దగ్గర ఒక వర్కర్ ఉంటాడు. వానికి ఆ యొక్క మిషన్‌లో చాలా ఎక్స్‌పిరియన్స్ ఉంటుంది. మిషన్‌లో ఎక్స్‌పిరియన్స్ ఉన్నవాని దగ్గరకు పోయి ఏంటిరా నువ్వు ఇలా చేశావంటే 'సార్! మీకేమి తెలుసుసార్. దీనిలో నాకు ఎక్స్‌పిరియన్స్. మీకేమి తెలియదు అంటాడు. మీదంతా పుస్తకం నాలెడ్జి. వానిదంతా experience knowledge. Practical knowledge. కాబట్టి practical knowledge దగ్గర మన bookish knowledge అంతా అయిపోతుంది. ఒక హృదయమిచ్చిన చోట మాత్రమే నీవు చాలా humble గౌరవాన్ని పొందుతావు. హనుమంతుడు ఉండేవాడు.

ఈ హనుమంతుడు రాముని దగ్గరకు వచ్చినపుడు రామా అన్నప్పుడు చాలా దీనుడై ఉండేవాడు. రావణుని చూసేటప్పటికి ధీరుడై నిల్చేవాడు. ఇక్కడ దీనత్వము అక్కడ ధీరత్వము ఉంటే వ్యత్యాసము ఏమిటి? అక్కడ మాస్టర్‌గా తీసుకున్నాడు. రావణుని సర్వెంట్‌గా భావించాడు. ఇక్కడ మాస్టర్ కావటానికి ఏమిటి కారణం సత్యాన్వేషణ. సత్యమును నిలబెట్టే నిమిత్తమై తాను చేసిన త్యాగము. ప్రపంచమును అనుభవించే నిమిత్తమై తాను చేసిన tricks రావణునివి. కనుక ఈ గుణముల లోపలే మన విలువ తరగటమో పెరగటమో జరుగుతుంది. కనుక మీరందరూ ఈ విషయాలను హృదయంలో చక్కగా అభివృద్ధి పరచుకోండి.

**(తేది. 30-07-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasaivacharamrutam